వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 03 అక్టోబర్ 2022

రాజంపేటలో వైభవంగా బిందెసేవ గ్రామోత్సవం

చదువులతల్లిగా జగజ్జనని

రాజంపేట అర్బన్, అక్టోబరు 2 ప్రభాతవార్త

రాజంపేట పట్టణంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బిందెసేవ గ్రామోత్సవం ఘనంగా జరిగింది. ఉపవాసాలతో, భక్తిశ్రద్ధలతో ఆర్యవైశ్య యువకులు బిందెసేవలో పాల్గొన్నారు. పట్టణ పురవీధుల్లో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. గ్రామోత్సవంలో వివిధ వేషధారణలు, మహిళల డప్పులు, జైమాత.. వాసవిమాత నినాదాలతో గ్రామోత్సవం భక్తిభావంతో జరిగింది. రాత్రి అమ్మవారిశాల సాధు కామాక్షమ్మ ఆలయం, చౌడేశ్వరి ఆలయాల్లో జగజ్జనని చదువుల తల్లి సరస్వతిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

25 ఎర్రచందనం దుంగలు పట్టివేత

పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 2ప్రభాతవార్త

పోరుమామిళ్ళ రేంజ్ మల్లేపల్లి సెక్షన్, నిచ్చెంద్లు బీట్ పరిధిలో 25 ఎర్రచందనం దుంగలను దాడి చేసి పట్టుకొని కేసు నమోదు చేసినట్లు పోరుమామిళ్ళ రేంజ్ ఆఫీసర్ టి. వెంకట రమణారెడ్డి తెలిపారు. జిల్లా అధికారి ఆదేశానుసారం పారిపోయిన ముద్దాల కోసం గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ దాడు లలో అటవీ సిబ్బంది పి. క్రిష్ణ, ఎఫ్ఎస్వో, మల్లేపల్లి సెక్షన్, ఎం క్రిష్ణయ్య ఎఫ్బీవో, మల్లేపల్లి ఎబివో వెంకటేస్, అబ్బవరం ఎఫ్బీవో ఎం. వీరప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాల్లో భాగంగా బద్వేలులో ఆదివారం సరస్వతీదేవి అలంకారంలో అమ్మవారు



దసరా ఉత్సవాల్లో భాగంగా ప్రొద్దుటూరులో అమ్మవారిశాలలో ఆదివారం శారదాదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు.

అహింస అనే ఆయుధంతో బ్రిటీషర్లపై పోరాడిన గొప్పనేత

గాంధీజి 153వ జయంతి వేడుకల్లో కలెక్టర్ విజయరామరాజు

కడప అక్టోబర్ 2, ప్రభాతవార్త

అహింసే ఆయుధంగా బ్రిటీషర్లపై పోరాడిన గొప్పనాయకుడు మాహాత్మ గాంధీ అని, ఆయన చూపిన పోరాట మార్గం ప్రపంచానికే ఆదర్శమని జిల్లా కలెక్టర్ విజయరామరాజు అన్నారు. మాహాత్మ గాంధీ 153వ జయంతి సందర్భంగా ఆదివారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో..నగరపాలక సంస్థ కమీషనర్ సూర్యసాయి ప్రవీణ్ చంద్, డిఆర్ఓ గంగాధర్ గౌడ్ ..లతో కలిసి ..మహాత్మ గాంధీ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ విజయరామరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ.. .కేవలం సత్యం, అహింస అనే ఆయుధాలతో, ఒక గొప్ప వ్యక్తిత్వంతో బ్రిటీష్ సామ్రాజ్యాన్ని పడగొట్టి, దేశానికి స్వాతంత్రం తేవడం గాంధీజీ జీవితం నుండి మనం నేర్చు కోవాలన్నారు. పరిశుభ్రత గురించి గాంధీజీ వివరించా రని, పరిశుభ్రత కేవలం ఆరోగ్యానికే కాకుండా ఒక దేశం యొక్క అభివృద్ధిని ప్రతిబింబిస్తుందన్నారు. భారతదేశం పరిశుభ్రంగా ఉండాలనే ఆకాంక్షతో చీపురు చేతబట్టి మురికివాడలు శు భ్రం చేశారన్నారు.నేడు అదే స్ఫూర్తితో భారత ప్రభుత్వం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని అమలుచేస్తోందన్నారు. దేశాన్ను తటినీ ఏకదాటిపైకి తెచ్చి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టడంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారన్నారు. దేశంపై చెరగని ముద్ర వేసి జాతిపిత అయ్యారన్నారు.ప్రపంచానికి సత్యాగ్రహం, అహింస అనే పదునైన ఆయుధాలను పరిచ యం చేసిన మహానుభావుడని, ఆ అస్త్రాలను పరిచయం చేయడమే కాక వాటిని ఉపయోగించి భరతమాతకు విదేశీ పాలన నుంచి విముక్తి కలిగించారన్నారు.మనమందరం ఆయన చూపిన మార్గం లో నడుస్తూ ,గాంధీజీ కలలు కన్న ఆశయాలకు అనుగుణంగా పనిచేసి దేశాభివృద్ధికి పాటుపడాలని కలెక్టర్ కోరారు. నగరపాలక సంస్థ కమీషనర్ సూర్యసాయి ప్రవీణ్ చంద్ మాట్లాడుతూ..గాంధీజీ ఆశయాలు అనుసరణీయమన్నారు. గాంధీజీ చూపిన బాటలో మనమందరం నడవాలని, దేశాభివృద్ధిలో పాలు పంచు కోవలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో విజయకుమార్, సమాచార శాఖ ఏడి వేణుగోపాల్ రెడ్డి, డివిజనల్ పిఆర్వో మస్తాన్ సాహెబ్, కలెక్టరేట్ లోని సెక్షన్ల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ బంగారం తాకట్టు

బ్యాంకును బురిడీ కొట్టించిన ముద్దాయి అరెస్ట్

జల్సాలకే ఈ దారునికి ఒడిగట్టాడు

పెనగలూరు, అక్టోబరు 2 ప్రభాతవార్త

జల్సాలకు వెళ్లి బంగారు అప్రైజర్, స్నేహితులు, తమ భార్య పేరుతో ఎక్కువ నగదును తనచేతివాటం చూపి నకిలీ బంగారం కుదువ పెట్టి నమ్మించి అధికారులను బురిడీ కొట్టించారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని చక్రం పేట గ్రామానికి చెందిన కాకర్ల శేఖర్ఆచారి, తండ్రి సుబ్ర మణ్యం ఆచారి. ముద్దాయి 9వ తరగతి వరకే చదువు కొని తన బావ వద్ద బంగారు పని నేర్చుకొని బెస్తపల్లెలో ఉన్న ఓబిలి ఎస్బిఐ బ్యాంకులో అప్రైజర్గా చేరి ఖాతాదారులు, మేనేజర్, సిబ్బందితో నమ్మకంగా పనిచేస్తూ తమ చట్టంలో భాగంగా సుమారు లోను మంజూరు చేసినప్పుడు లక్షకు వెయ్యి రూపాయలు కమీషన్ పొందేవాడు. అయితే 2020లో రాజంపేటలోని ఒక ఫ్యాన్సీస్టోర్లో రోల్డ్గోల్డ్ నగదు తీసుకొని వాటిని బంగారు వస్తువులుగా ద్రవీకరిస్తూ బ్యాంకువారిని మోసం చేసి అప్రైజర్ సర్టిఫికెట్ ఇవ్వగా మరికొన్నింటిలోను ఇతర అప్రైజర్లు సంతకాలు తామే పెట్టి సర్టిఫికెట్ ఇవ్వగా అధికారులు ఇతనిపై నమ్మకంతో బంగారు రుణాలు మంజూరు చేసేవారు. శేఖర్ ఆచారి తమ పేరుతో 5 గోల్డ్లోన్లను, తమ భార్య 4 లోన్లు తీసుకొని వారి ఇరువురు పేరుతో 1387.50 గ్రాములు నకిలీ బంగారంతో 39 లక్షల 41 వెయ్యి డబ్బులు తీసుకొని అదేవిధంగా తనకు బాగా తెలిసిన స్నేహితుల వద్ద బంగారు ఉన్నది కాబట్టి తాను అప్రైజర్గా మీపేరు పెట్టుకొంటానని చెప్ి వారిని నమ్మించి మోసం చేసి మరో 9 మంది ద్వారా మొత్తం 21 గోల్డ్ లోన్లకు 3432.90 నకిలీ బంగారంతో ఒక కోటి 52 లక్షల 818 రూపాయలు తీసుకొని దాంతో విలువైన కార్లు, సెల్ఫోన్, బంగారు వంటి విలువైన వస్తువులు కొని జీవితాన్ని జల్సా చేస్తూ ఉండేవాడు. అంతలో ఈ యేడాది సెప్టెంబరు 17, 18 తేదీల్లో రాజంపేట ఆర్బిఐ ఆఫీసులో పనిచేసే పుష్పలత ఓబిలి బ్రాంచిని త్రైమాసిక తనిఖీలు చేసి గోల్డ్ లోపాలకు సంబంధించి ఆభరణాలన్నింటిని తనిఖీ చేయగా శేఖర్ఆచారి బాగోతం బయట పడింది. మొత్తం 30 లోన్లకు సంబంధించి అన్ని ఆభరణాలు తనిఖీ చేయగా నకిలీవి అని తేలింది. దీనిపై రాజంపేట రీజనల్ మేనేజర్ రాజవరపు రామక్రిష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ చెన్నకేశవులు కేసు నమోదు చేయగా రాజంపేట రూరల్ సిఐ పుల్లయ్య కేసు దర్యాప్తులో భాగంగా శనివారం కొండూరు క్రాస్ వద్ద ముద్దాయి శేఖర్ ఆచారిని అరెస్ట్ చేయడం జరిగిందని డిఎస్పి శివభాస్కర్రెడ్డి తెలిపారు. అతని వద్ద నుండి విలువైన వస్తువులు, ఇంటిలో ఉన్న వస్తువులను సీజ్ చేయడమైందని, అన్నమయ్యజిల్లా ఎస్పి ఆదేశాల మేరకు డిఎస్పి సూచనలతో ముద్దాయి అరెస్ట్కు సహకరించిన ఎస్ఐ చెన్నకేశవులు, సిబ్బందిని రాజంపేట డిఎస్పి అభినం దించారు. ఈ కేసుపై దర్యాప్తు ఒకనసాగుతుందని డిఎస్పి తెలిపారు.

గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు

– టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులురెడ్డి

కడప వైద్య విభాగం, అక్టోబరు 2, ప్రభాతవార్త:

గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం కడప నగరంలోని వైవీ స్ట్రీట్ సమీపంలో ఉన్న గాంధీ విగ్రహానికి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులురెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేయాలని తెలిపారు. ఆయన స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జిలానీబాషా, శివ, రాంప్రసాద్, జయశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అలుపెరగని పోరాటయోధుడు గాంధీజి

రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు, అక్టోబరు 2 ప్రభాతవార్త

స్వాతంత్ర్య పోరాట యోధుల్లో మోహన్దాస్కరంచంద్ గాంధీజి అలుపెరగని యోధుడు అని రైల్వేకోడూరు శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. ఆదివారం స్థానిక పట్టణంలోని టోల్గేటు వద్ద ఉన్న గాంధీజి విగ్రహానికి ఎమ్మెల్యేతో పాటు వైసిపి నాయకులు పంజం సుకుమార్ రెడ్డి, తోట శివసాయిలు ఘనంగా పూలమాలతో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో గాంధీజి ఒక ప్రత్యేక త్యాగశీలి అని, భారతదేశానికి పోరాటం తేవడంలో ప్రత్యేక ప్రతిభశాలి గాంధీజి అని ఆయన కొనియాడారు. శాంతియుతంగా స్వాతంత్ర్య పోరాటంలో చక్కటి ప్రతిభను కనబరచి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీజి విశేష కృషి చేశారని, 153వ జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, యువత ఆయన మార్గాన్ని ఉంచుకొని దేశసేవలో పాల్గొనేలా గాంధీజి మార్గాన్ని ఎన్నుకోవాలన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం 153వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నదని అన్నారు. ప్రతియేటా ఆయనను స్మరించడం ఎంతో గొప్పగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్రెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, మైనార్టీ నాయకులు కోడూరు మస్తాన్, వైఎస్ కరిముల్లా, గునిశెట్టి రమేష్, రమణారెడ్డి, సుధాకర్రాజు, సర్పంచ్ బుడిగి శివయ్యతో పాటు వైసిపికి చెందిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని జేసికి వినతి

రాయచోటి టౌన్, అక్టోబర్ 2ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా పరిధిలోని మైనార్టీల సమస్యలు పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియాకు ఆదివారం ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఫారూక్, రాష్ట్ర అసోసియేట్ అధ్ యక్షులు అలియాస్బాషా, ప్రధాన కార్యదర్శి నజీర్ల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అన్నమయ్య జిల్లాలో మైనార్టీల కొరకు స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని, అలాగే కాంపిటేషన్ పరీక్షల కొరకు మైనార్టీస్ విద్యార్థులకు స్టడీ సెంటర్ స్థాపించాలని, రాష్ట్ర రెండో అధికార బాష ఉర్దూను పటిష్టంగా అమలు పరచాలని వినతి పత్రంలో కోరారు. అలాగే దశాబ్ద కాలంగా సుమారు 1000 ఉర్దూ ఉపాధ్యాయ పోసు ్టలు ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చేయాలని కోరారు.

గాంధీకి అవమానం...

గరుగుపల్లి గ్రామసభలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేయని వైనం

అన్నమయ్యజిల్లా, అక్టోబర్2, ప్రభాతవార్త

స్వతత్ర సమరయోధుడు మహాత్మాగాంధీ జయంతి వేడుకలలో ఆయన పోటోకు పూలమాల వేయకుండా గ్రామ సభ నిర్వహించడం మండట వ్యాప్తంగా చర్చనీయాం శమైంది. ఆయన జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని గాలివీడు మండలంలోని గరుగుపల్లి పంచాయితీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన గ్రామసభ అభాసుపాలైంది. గ్రామసభలో పంచాయితీ సర్పంచ్తో పాటు వార్డు మెంబర్లు ఎవ్వరు హాజరు కాకుండానే గ్రామసభను నిర్వహించారు. పంచాయితీ కార్యదర్శితో పాటు పలువురు మహారాష్ట్రకుకు చెందిన వలస కూలీలను హాజరు పరచి గ్రామసభను నిర్వహించారు. కనీసం గాంధీజీ చిత్రపటానికి పూలమాల కూడా వేయకుండా సభను నిర్వహించడం అందరిని ఆశ్చర్యపరచడంతో పాటు అవమానానికి గురి చేసింది. అంతేకాకుండా గాందీజీ సంస్మరణ సభ ఏర్పాటులో 2013, 2014 ఉపాధిహామీ పనులకు సంభందించి ప్రణాళిక, పనుల గుర్తింపు అని బ్యానరు ఏర్పాటు చేయడం అందరిని విశ్మయపరిచింది. ఇదిలా ఉంటే ఉపాధి పనులు గుర్తించే సమావేశంలో సంభంధిత ఫీల్డు అసిస్టెంటు లేకుండా మేట్ ను పెట్టుకొని చేయడం ఎలా అని గ్రామస్థులు ప్రశ్నిస్తు న్నారు

పంచాయితీ కార్యదర్శి వివరణః

ఈ విషయంపై గ్రామ పంచాయితీ కార్యదర్శి ఆంజినేయులును వివరణ కోరగా ఈ సమావేశాన్ని గాంధీ జయంతి సంధర్భంగా సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు. సమావేశంలో ఉపాధిహామీ పనులకు సంభదించి ఎటువంటి నిర్ణయాలు తీసుకోలేదని తెలిపారు.

గాంధీ అడుగు జాడలు స్ఫూర్తిదాకయం, ఆదర్శనీయం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్బాషా, నగర మేయర్ సురేష్బాబు



కడప అక్టోబర్ 2, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మా గాంధీ అడుగు జాడలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకం, తీయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ బాషా, నగర మేయర్ కే సురేష్ బాబులు సంయుక్తంగా పేర్కొన్నారు. ఆదివారం జాతిపిత మహాత్మా గాంధీ 153వ జయంతిని పురస్కరించుకొని స్థానిక 1వ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణ లలో జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ బాషా, నగర మేయర్ కే సురేష్ బాబులు ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ భాష మాట్లాడుతూ మన జాతిపిత మహాత్మా గాంధీ 153వ జయంతి ఉత్సవాలు భారత దేశ వ్యాప్తంగా నే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కూడా ఎక్కడైతే భారతీయులు ఉన్నారో ఆయా ప్రాంతాల్లో జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులు అర్పించడం జరుగుతోం దన్నారు. మన భారత దేశానికి స్వాతంత్రం వచ్చిందంటే భారతదేశంలో 135 కోట్ల మంది జనాభా స్వేచ్ఛాయుత వాతావరణంలో గాలిని పీల్చుకుంటూ జీవనం సాగిస్తున్నారంటే ఆ ఘనత ఆ మహాత్మా గాంధీ కె దక్కుతుందని అన్నారు. ఆయన దేశ స్వాతంత్రం కోసం అనేక ఉద్యమాలు చేసి ఈ దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చి పెట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహాత్మా గాంధీ కలలుగన్న రామరాజ్యా నిర్మాణానికి కృషి చేస్తూ, గ్రామాలు అభివృద్ధి చెందితేనే ఆ ప్రాంతాలు, ఆ రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని, గాంధీ ఆశయాలకు అనుగుణంగా మన రాష్ట్రంలో గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ వాలంటీర్లు వ్యవస్థను తీసుకొని రావడం జరిగిందని అన్నారు. ప్రతి సచివాలయంలో 10 నుండి 20 మంది ఉద్యోగులను నియమించి ద్వారా రాష్ట్రంలో ఒక లక్ష 35 వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. ఆ ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కె దక్కుతుందన్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను సంతృప్తి స్థాయి లో అందించడం జరుగుతోందని చెప్పారు. గత ప్రభుత్వాలలో సంక్షేమ పథకాలు రాని పక్షంలో పేద ప్రజలు ఎక్కడికి వెళ్లాలన్న కూడా తెలియలేదని అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాల మేరకు ప్రస్తుత ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్నదని చెప్తూ మహాత్మా గాంధీ మహోన్నతమైన వ్యక్తిని స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. నగర మేయర్ కె. సురేష్ బాబు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని దేశ వ్యాప్తంగా కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కూడా జరుపుకోవడం జరుగుతోందని ఆయన మహోన్నత వ్యక్తి అని అన్నారు. మహాత్మా గాంధీ హింసా మార్గాన్ని విడనాడి అహింసా మార్గం అనుసరించి సత్యాగ్రహంనే ఆయుధంగా భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చి పెట్టారన్నారు. తొలుత స్థానిక 1వ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ భాష, నగర మేయర్ కే సురేష్ బాబు లు ఘనంగా నివాళులు అర్పించారు.

కడప నగర మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో ..

కడప నగర మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటుచేసిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ భాష, మేయర్ కె. సురేష్ బాబు, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ 153వ జయంతిని పురస్కరించుకొని కడప నగర మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నగరాన్ని సుందరంగా తీర్చి దిద్దుట లో భాగంగా గివ్ అవే ప్లాస్టిక్ దినోత్సవం, ట్రాన్స్ఫార్మేషన్, ఏరాడికేషన్ కార్యక్రమాలలో కడపలోని మురికి స్థలాలను అందంగా వినూత్నంగా ముగ్గు లేదా పెయింటింగ్ తో మార్చడం పై పోటీలు నిర్వహించడం గెలుపొందిన వారికి డ్రిప్ పద్ధతిలో ఎంపిక చేసి బహుమతులు, ప్రశంసాపత్రాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ భాష, మేయర్ కె. సురేష్ బాబు, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ చేతుల మీదుగా అందించడం జరిగింది. అలాగే క్లీన్ కడప పుస్తకాన్ని ఆవిష్కరించారు. తదుపరి కడప మున్సిపల్ కమిషనర్ సాయి ప్రవీణ్ చంద్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడలను, ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని అనుసరించాలని అన్నారు. నగర సుందరీకరణలో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. క్లీన్ కడపలో భాగంగా కార్పొరేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం జరుగుతుందని అందుకు ప్రజలు కూడా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, కార్పోరేటర్లు, వైసిపి నగర మైనార్టీ అధ్యక్షులు షఫీ, వైసిపి నాయకులు, నాయకురాళ్లు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ప్రజాలపై అధికార పక్ష దోపిడీని అరికట్టడమే తన బాధ్యత
టిడిపి ఇన్ఛార్జి జి.వి. ప్రవీణ్కుమార్రెడ్డి
IIలో

అన్ని రంగాల్లో ఏపీని నాశనం చేసిన జగన్

ప్రజాపోరు ముగింపు సభలో బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్

ప్రొద్దుటూరు అక్బోర్ 2, ప్రభాతవార్త



రాష్ట్రంలో వైసిపి అధికారం చేపట్టి మూడున్నర అయ్యేలా కాలంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్ని రకాలుగా ఏపీని నాశనం చేశారని బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ ధ్వజమెత్తారు. ఆదివారం ప్రొద్దుటూరులో జరిగిన ప్రజాపూర్ ముగింపు సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సభను ఉద్దేశించి మాట్లాడుతూ జగన్ అవినీతి అరాచక పాలన మోసపూరిత విధానాలు ఎండగట్టిందుకే బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ప్రజా పోరు సభలు నిర్వహిస్తున్నామన్నారు దేశంలో భిన్నమైన విలక్షణమైన పార్టీ బిజెపి అన్నారు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా దేశంలో ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పిలుపునివ్వడం ప్రజల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధిని స్పష్టం చేస్తుందన్నారు నరేంద్ర నరేంద్ర మోడీ పిలుపుమేరకు దేశంలో 18 కోట్ల మంది కార్యకర్తలు 15 రోజులపాటు సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు క్షయ రోగులను రోగులను దత్తత తీసుకోవడం నీటి విలువ పై అవగాహన నేతరణలకు ఆసరాగా నిలవడం లాంటి కార్యక్రమాలు నిర్వహించమన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఏమి చేశావని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే బటన్ నొక్కుతున్నాను కదా అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు 16 లక్షల కోట్ల బడ్జెట్లో కేవలం సంక్షేమం పేరుతో రెండున్నర లక్షల కోట్లు ప్రజలకు పంపిణీ చేశానని మిగిలిన 14 లక్షల కోట్లకు సమాధానం చెప్పాలన్నారు 33 కేంద్ర పథకాల ద్వారా 22 లక్షల కోట్లు ప్రజా సంక్షేమానికి మోడీ ఖర్చు పెట్టారన్నారు దేశంలో 12:30 లక్షల కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టిన ఘనత మోడీది అన్నారు ఆత్మ నిర్వర్ పథకం ద్వారా నాలుగు లక్షల కోట్లతో పది లక్షల మెట్రిక్ టన్నులు ఉచిత బియ్యం పంపిణీ చేశామన్నారు కానీ ముఖ్యమంత్రి ఐదు లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని దారి మళ్ళించారన్నారు రాష్ట్రంలో మైనింగ్ గంజాయి మద్యం ఇసుక లాంటి అక్రమ దందాలు చేసుకునేందుకు జగన్ అనుచరులకు కల్పించారన్నారు దేశంలో మూడు కోట్ల 55 లక్షల ఇల్లు లేని నిరుపేదలకు మంజూరు చేయగా రాష్ట్రంలో 25 లక్షల ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నిధులు మందిని చేసిందన్నారు కానీ బాధ్యత గల ముఖ్యమంత్రిగా ఎన్ని ఇళ్లను పూర్తి చేశావని ప్రశ్నించారు. కేంద్ర పథకాల ద్వారా వచ్చిన నిధులని మీ తండ్రి వైయస్సార్ జగన్ అన్నల పేరుతో పథకాలు కొనసాగిస్తున్నారని విమర్శించారు బాలింతలకు 5000 రూపాయలు కేంద్ర ప్రభుత్వం అందిస్తుంటే జగనన్న కానుక పేరుతో పథకాన్ని అమలు చేయడం సిగ్గుచేటు అన్నారు ప్రొద్దుటూరులో అమృత పథకం కింద 130 కోట్లు మంజూరు చేస్తే ఇంతవరకు పూర్తి చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నో పథకాల ద్వారా నిధులను మంజూరు చేస్తే పక్కదారి పట్టించి రాష్ట్రం మింగేసిందని విమర్శించారు రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేయకపోగా మూడు రాజధానులు నిర్మిస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు కేవలం మహిళలు ప్రజలపై దాడులు అరాచక పాలన కొనసాగించడం జగన్ కి దక్కిందన్నారు ముఖ్యమంత్రిగా కాకుండా వ్యాపారవేత్తగా రాష్ట్రంలోని మద్యం ఇసుక మైనింగ్ లాంటి వ్యాపారాలు చేస్తున్నాడని విమర్శించారు సొంత జిల్లాలో ఎలాంటి నీటి ప్రాజెక్టులు చేపట్టలేదని విమర్శించారు గండికోట నిర్వాసితులకు ఇంతవరకు నష్టపరిహారం చెల్లించలేదని దుయ్యబట్టారు ఎంపీ సీఎం రమేష్ యాదవ్ మాట్లాడుతూ జగన్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకే ఐదువేల బహిరంగ సభలు నిర్వహించామని పేర్కొన్నారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ జగన్ చేసే పాలనపై చలోక్తులు ఇచ్చినారు కురువం ప్రొద్దుటూరు బంగారు ప్రొద్దుటూరుగా పిలిచేవారని ప్రస్తుతం ఎమ్మెల్యే బావమరిది బంగారు రెడ్డి చేతిలో ఉండిపోయిందని విమర్శించారు, ఈ బహిరంగ సభలో బిజెపి జిల్లా అధ్యక్షులు కర్నాటి ఎల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రొద్దుటూరు బిజెపి ఇన్చార్జ్ గొర్రె శ్రీనివాసులు, సతీష్ కుమా,ర్ పట్టణ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, కార్యదర్శి ఆంజనేయులు, బిజెపి నాయకులు కోనేటి ప్రదీప్ రెడ్డి, నరేంద్ర, ప్రకాష్, శరత్ బాబు, రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

ప్రజలపై అధికారపక్ష దోపిడీని అరికట్టడమే తన బాధ్యత

టిడిపి ఇన్‌ఛార్జి జి.వి. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

ప్రొద్దుటూరు అక్టోబర్ 2, ప్రభాతవార్త

దసరా పండుగ సందర్భంగా ప్రొద్దు టూరులో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్లో ఉచి తం పేరుతో లోపల అధికారపక్ష దోపిడిని అరికట్టే బాధ్యత ప్రధాన ప్రతిపక్ష నాయ కుడిగా తనకు ఉందని టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు ఆదివారం మధ్యాహ్నం తన నివాసంలో ఆయన విలాకర్లతో మాట్లాడుతూ దసరా ఉత్సవాలలో మైసూర్ తర్వాత పేరుగాంచిన ప్రొద్దుటూరును అలజడి కేంద్రంగా రాష్ట్రవ్యాప్తంగా తెలిసి ఎందుకు ఎమ్మెల్యే రాచమల్లు కారకుడు అయ్యాడని విమ ర్శించారు గత కొన్ని సంవత్సరాలుగా ఎగ్జిబిషన్కు బకాయిలు ఉన్న కాంట్రాక్టర్లపై చొరవ తీసుకొని మున్సిపాలిటీకి వసూలు చేయించాలని డిమాండ్ చేశారు ప్రతి అంశంలో ప్రొద్దుటూరు ప్రజలపై దోపిడీని అరికట్టేందుకు కృషి చేయవలసిన బాధ్యత ప్రతిపక్ష నాయకుడిగా తనకుందన్నారు ఎగ్జిబిషన్ లోపల రేట్ల గురించి చర్చించేందుకు ఎమ్మెల్యే ఆహ్వా నాన్ని స్వాగతించామన్నారు అందుకు అనుగుణంగా టిడిపి పార్టీ శ్రేణులతో చర్చించి ఎమ్మెల్యేతో జరపాల్సిన అంశాలపై నిర్ణయం తీసుకునేందుకే పార్టీ శ్రేణులను ఆహ్వానించామన్నారు ఈ నేపథ్యంలో ఎగ్జిబిషన్కు ఎమ్మెల్యే రాచమల్లు చేరుకున్నారన్న వార్త విని తాను అసహనానికి గురయ్యాను అన్నారు తక్షణమే ఎగ్జిబిషన్‌కి బయలుదేరగా ఎమ్మెల్యే రాచమల్లు చొరవ తీసుకొని ప్రతిపక్ష నాయకులను 10 మందిని మాత్రమే పంపించాలని పోలీసులను కోరవచ్చు కదా అని ప్రశ్నించారు. ఒక సామాన్యమైన కుటుంబం నలుగురు ఎగ్జిబిషన్ కి వెళ్తే రమేశ్ రుసుముతో పాటు నాలుగు రకాల అంశాలు కలిపి 2021లో 770 రూపా యలు అయితే 2022లో 1060 రూపాయలు అవుతుందని 290 రూపా యలు అదనంగా ప్రజలపై భారం పడుతుందని విమర్శించారు ఎమ్మెల్యే రాచ మల్లు రాజకీయ నాయకుడిగా కాకుండా వ్యాపారస్తునిగా అవతారమెత్తి అమ్యూ జెమ్ంట్ స్టాళ్ల వద్ద కోటి 20 లక్షలు వసూలు చేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అంతేకాకుండా పండుగ జరిగే మూడు రోజులలో ఎంతైనా అమ్ము కొండిని వారికి అవకాశం ఇచ్చిన మాట వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. అధికార పక్షమైన విపక్షమైనా అందరికీ ఒకే చట్టం వర్తిస్తుందన్నారు. గత సంవత్సరంలో ఉన్న రేట్లనే కొనసాగించాలని ఆయన ఎమ్మెల్యేకు సూచించారు.

ఎమ్మెల్యే కుటుంబ సభ్యులపై ఆరోపణలు తగదు

వైసిపి కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి

ప్రొద్దుటూరు అక్టోబర్ 2, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజక వర్గంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అండగా ఉంటూ వారి మనసుల్లో నిలిచిన ఎమ్మెల్యే రాచమల్లు కుటుంబ సభ్యుల పై టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ రెడ్డి చేసిన అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ వైసిపి కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఎగ్జిబిషన్‌లో అధిక ధరలతో పేద మధ్యతరగతి ప్రజలకు భార మవుతున్న నేపథ్యంలో ప్రవేశ రుసుమును తానే భరించి ప్రజలకు ఉచిత ప్రవేశం కల్పించిన ఎమ్మెల్యేపై టాక్స్‌లు వసూలు చేస్తున్నారని అసత్య ఆరోపణలు చేయడానికి తీవ్రంగా ఖండించారు. ఎగ్జిబిషన్ లోపల వినోద కార్యక్రమాల పరికరాలు తినుబండారుల స్టాల్స్ వాటిపై కోటి పది లక్షలు వసూలు అవుతుండగా మిగిలిన 32 లక్షలు ఎమ్మెల్యే సొంత నిధుల వల్ల ప్రజలకు మేలు జరిగిందా లేదా అని ప్రశ్నించారు. ఎగ్జిబిషన్ లోపల ఎంగేజ్మెంట్ రేట్లు అధికంగా పెట్టి ప్రజలను దోపిడీ చేస్తున్నారని ప్రతిపక్షాల విమర్శలపై విరుచుకుపడ్డారు సాధారణంగా గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి రేట్ల వ్యత్యాసం ఉంటుందన్న జ్ఞానం ప్రవీణ్ కు లేకపోవడం దురదృష్టకరమన్నారు. గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి 10 లేక 20 రూపాయలు ప్రతి అంశంపై పెరిగి ఉండొచ్చునే అభిప్రాయం వ్యక్తం చేశారు దాన్ని దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు దోపిడీ చేస్తున్నారని ప్రవీణ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు సరికాదన్నారు. ఇకపై ఎమ్మెల్యే కుటుంబ సభ్యులపై టాక్సు వసూలు చేస్తున్నారని వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు నిజంగా ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే టిడిపి నుండి పదిమంది నాయకులతో వచ్చి ఎమ్మెల్యే రాచమల్లుతో చర్చలు జరిపి ఉంటే రాజకీయ నైతికత ఉందని ప్రజలు ఆదరించే వారన్నారు. ఓటమికి నిదర్శనంగా చెప్పుకునే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నిజాలు తెలుసుకోకుండా ఎమ్మెల్యే రాచమల్లు పై అవాకులు చవాకులు పేలడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా ప్రజా సంక్షేమం కోసం మంచి సలహాలు సూచనలు ఇచ్చి ప్రజలకు చేరువవ్వాలని హితవు పలికారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు కమల్ భాష జిలాని పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో అల్లర్లు సృష్టించే ప్రయత్నం ప్రవీణ్‌కు తగదు

వైసిపి కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి

ప్రొద్దుటూరు అక్టోబర్ 2, ప్రభాతవార్త

శాంతియుతంగా ఉన్న ప్రొద్దు టూరు పట్టణంలో అల్లర్లు సృష్టించి శాంతి భద్రతలకు విఘాతం కల్పించే ప్రయత్నం చేయ డం టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డికి తగదని వైసిపి కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత రెండు రోజులుగా ఎగ్జిబిషన్ ప్రవేశము అమేజ్మెంట్ రేట్ల పై ప్రతిపక్ష నాయకులు విమర్శలపై ఆయన ఘాటుగా స్పందించారు. గత కొన్ని సంవత్సరాలుగా దసరా పండుగ సందర్భంగా ఏర్పాటు చేసే ఎగ్జిబిషన్లో ప్రవేశ రుసుము అధిక రేట్లతో విక్రయిస్తూ పేద మధ్య తరగతి వర్గాలకు భారమవుతుందన్న సదుద్దేశంతో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఎగ్జిబిషన్ ప్రవేశ రుసుమును తానే భరించి ప్రజలకు భారం తగ్గించే ప్రయత్నం చేశారన్నారు. కానీ ప్రొద్దుటూరు ప్రతిపక్ష నాయకులు లింగారెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి బిజెపి బాలచంద్రారెడ్డిలు జీర్ణించుకోలేక ఉచిత ప్రవేశం పేరుతో ఎగ్జిబిషన్ లోపల దోపిడీ చేస్తున్నారని ఎమ్మెల్యేపై ఆరోపణలు చేశారన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు ఆహ్వానం మేరకు టిడిపిలోని ఇన్చార్జి సీనియర్ నాయకులు కలసి ఎమ్మెల్యేతో చర్చలకు రావలసింది పోయి పక్క నియోజకవర్గ ప్రాంతాల నుండి అక్క తాయిలను తీసుకువచ్చి ప్రొద్దుటూరులో అల్లర్లు సృష్టించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవీణ్ ప్రయత్నించడం సరికాదన్నారు. పక్క ప్రణాళికతో ముందుగా టిడిపి శ్రేణులకు తన నివాసాన్ని రమ్మని సమాచారం ఇచ్చి ర్యాలీగా బయలుదేరితే పోలీసులు అడ్డుకుంటారని తెలిసి నాటకాలు ఆడే ప్రయత్నం చేశారని ఎద్దేవా చేశారు. కోవటంలో కుళాయి రెడ్డి ఫోటో దిగుతుంది నల్లపూతుల నాగరాజు ప్రొద్దుటూరుకు చెందిన వారిని తరలించి కృత్రిమ గొడవలు సృష్టించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించారని, ప్రొద్దుటూరును శాంతి యుతంగా ఉంచేందుకు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు సత్యం లక్ష్మీదేవి పాల్గొన్నారు.

భార్యపై అనుమానంతో భర్త పురుగుల మందుతాగి మృతి

రామాపురం, అక్టోబర్ 2ప్రభాతవార్త:

మండలంలోని కల ్పనాయుని చెరువు పంచాయతీ యానాది కాలనీకి చెందిన సవరం రమణయ్య (55) అనే వ్యక్తి భార్యపై అనుమానం పెంచుకొని పరుగుల మందు సేవించి ఆదివారం మృతి చెందినట్లు ఎస్ఐ జయరాములు తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కడప జిల్లా చెన్నూరు మండలానికి చెందిన రమణయ్యకు రామాపురం మండలం కల్పనాయుని చెరువు పంచాయతీ యానాది కాలనీకి చెందిన గంగాదేవితో వివాహం జరిగింది. ఇటీవల రమణయ్య తండ్రి 5 నెలల క్రితం చనిపోవడంతో తాను భార్యతో అత్తగారింటికి ఇచ్చి ఇక్కడే ఉండిపోయారు. కొన్ని రోజులుగా భార్య గంగాదేవిపై అనుమానాలు పెట్టుకుని శనివారం సాయంత్రం పురుగుల మందుతాగి చికిత్స కోసం కడప రిమ్స్ తరలించారు. కడప రిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతున్ని శవపరీక్ష తరువాత మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి

గాలివీడు, అక్టోబర్ 2ప్రభాతవార్త:

జాతిపిత మహాత్మా గాంధీ 153వ జయంతి గాలివీడు గేటు దగ్గర గాంధీజి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసనే ఆయుధంగా చేసుకుని బ్రిటిష్ వారిని ఎదిరించి శాంతియుతంగా పోరాడి దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించి చరిత్రలోనే గొప్ప వ్యక్తిగా, జాతిపితగా మహాత్మా గాంధీ నిలిచారని కొని యాడారు. మహనీయుని ఆలోచనలు అందరికీ ఆదర్శ ప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వెంకటనారాయణ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉపా ధ్యక్షులు లక్షుమయ్య, టిడిపి నాయకులు బండి అనిల్‌రెడ్డి, మిట్టే నాయక్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ సత్యరెడ్డి, సర్పంచ్‌లు పార్థసారధి రెడ్డి, రవికుమార్ నాయుడు, మాజీ సర్పంచ్ మహమ్మద్, రియాజ్ మాజీ ఎంపిటిసి శేషారెడ్డి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

గాలివీడు, అక్టోబర్ 2ప్రభాతవార్త:

పురాతన కాలం నుంచి సంచార జీవనం సాగిస్తూ నేటికి దర్భర జీవితాన్ని అనుభవిస్తున్న వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు, న్యాయవాది నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వడ్డెర సంఘం యువ నాయకులు పవన్ కుమార్ గృహంలో వడ్డెర సంగ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెరలు ఆర్థికంగా, సామాజికంగా విద్యాపరంగా రాజకీయంగా ఎదగాలంటే అందరం సమైక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వడ్డెరలను ఎస్టీలుగా ప్రకటించే వరకు ఉద్యమించక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ నాయకులు రామాంజినేయులు, నాగేశ ్వర్‌రావు, వీర రాఘవులు, నగేష్, శ్రీనివాసులు, రవి, పాల్గొన్నారు.

నా జీవితమే నా సందేశమని చాటిన మహనీయుడు గాంధీజీ

రాయచోటి, అక్టోబర్ 2ప్రభాతవార్త:

నా జీవితమే నా సందేశమని చాటిన మహనీయుడు మహాత్మా గాంధీజి అని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాం ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. రాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలనీలోని మండిపల్లి భవన్‌లో గాంధీజి 153వ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజి కలలు కన్న పాలన కొరకు రాజకీయ నాయకులందరూ ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు భారీగా పాల్గొన్నారు.

గాంధీ మహాత్ముడికి ఘన నివాళి

రాయచోటి, అక్టోబర్ 2ప్రభాతవార్త:

దేశ ప్రజలందరూ అహింసా మార్గం లో నడుస్తూ శాంతి స్థాపనకు కృషి చేయాలని శ్రీసాయి విద్యాసంస్థల అసి స్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాయచోటి పట్టణం శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం గాంధీ జయంతి సందర్భంగా గాంధీ మహాత్ముడు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళుర్పించారు. ఈ సందర్భం గా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశం గురించి గాంధీజి కన్న కలలు సహ కారం కోసం మనమందరం కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్, వైస్‌ప్రిన్సిపల్ వివిధ విభాగాల అధిపతులు గాంధీజి గురించి కొని యాడారు. కార ్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ కళాశాలలో గాంధీ జయంతి వేడుకలు

పులివెందుల, అక్టోబరు 02, ప్రభాతవార్త :

పులివెందులలోని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం 153వ మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనం గా నిర్వహించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సూర్యనారాయణ రెడ్డి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ అహింసా మార్గాన్ని అనుసరించి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తన స్వరాన్ని పెంచిన భారత జాతీయ ఉద్యమ నాయకుడు మహాత్మాగాంధీ అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమాలను ప్రశ్నించలేని అధికారులు

చింతకొమ్మదిన్నె అక్టోబరు:2 ప్రభాతవార్త

కళ్లముందు అనేక అక్రమాలు జరుగుతన్నా, అదికారులకు తెలిసినా పట్టించుకోని అదికారులు అభివృద్ధికి మాతం మోకాలడ్డుతున్న సంగటనలు చోటు చేసుకోంటున్నాయి. భు కబ్జాలు,అక్రమ మట్టి తరలించి కోట్లు గడిస్తున్నా అదికారులు గుడ్లప్పగించి చూస్తుంటారే తప్ప ప్రశ్నించిన పాపాన పోలేదు. ఇప్పటికే మండల పరిదలో అక్రమ లేఔట్లు, రాత్రివేలల్లో అక్రమార్గాన మట్టిని తరలించడం, యధేచ్ఛగా జరుగుతుంది. అక్రమణ దారులకు అదికారులు సహాయ సహకారాలు అందిం చారన్న అరోపనలు ఉన్నాయి.ఇన్ని అక్రమాలు జరుగుతున్న పట్టించుకోని అదికారులు ప్రజలు నివాసముండే ప్రాంతాల్లోని రొడ్లలో నిలిచివున్న వర్షపు నీడిని తోలగించి మట్టిని తోలుతున్న గ్రామపంచాయితీ సర్పంచుకు, గ్రామ పంచాయితీ అదికారికి ఎరిగేషన్ అదికారి నుండి తమ అనుమతి లేకుండా మట్టిని ఎలా తోలుతారని ప్రశ్నించడం జరిగింది. అదివారం సికెదిన్నె గ్రామంనుండి మా కాలనీలో రోడ్డుపై వర్షపు నీరు నిల్వ ఉన్నాయని జిల్లా స్థాయి అదికారులకు పిర్యాదు చేయడం జరిగింది.అ పిర్యాదు మేరకు గ్రామ పంచాయితీ అదికారి రాఘవరెడ్డి,సర్పంచు మహేశ్వరరెడ్డి వెల్లి రోడ్డుపై ఉన్న వర్షపు నీటిని తోలగించి మట్టిని తోలడం జరిగింది.

ఇండ్ల రామసుబ్బారెడ్డి, నరాల రామారెడ్డికి ఘన సన్మానం

ప్రొద్దుటూరు అర్బన్ అక్టోబర్ 2, ప్రభాతవార్త

స్థానిక రామేశ్వరంలోని బుశెట్టి కళ్యాణ మండపంలో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రధానం చేసిన ప్రముఖ అవధాని నరాల రామారెడ్డి, ప్రముఖ మానసిక వైద్యులు ఇండ్ల రామసుబ్బారెడ్డికి ప్రొద్దుటూరు ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు నాగదస్తగిరిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ తనకు మరో జన్మ వుంటే కవిగా పుట్టి, ప్రజలను ఆనందింప జేయాలని వుందని పేర్కొన్నారు. మానసిక రుగ్మతలను సైతం నివారించగలిగే వారు మానసిక నిపుణులు ఇండ్ల రామసుబ్బారెడ్డి, కవి రామారెడ్డి అని కొనియాడారు. కడప జిల్లా అంటే ఫ్యాక్షన్ అనే మూఢ నమ్మకం వుందని, కానీ ఇండ్ల రామసుబ్బారెడ్డి, నరాల రామారెడ్డి లాంటి వారు, అన్నమయ్య, మొల్ల, వీరబ్రహ్మేంద్రస్వామి, పుట్టపర్తి నారాయణాచార్యులు, సురభి నాటక సంస్థ వంటి గొప్ప వారు కూడా వున్నారని వివరించారు. మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి మాట్లాడుతూఇండ్ల రామసుబ్బారెడ్డి, నరాల రామారెడ్డి డాక్టరేట్ పొందడం గర్వకారణమని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, స్పందన సేవా సంస్థ అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, సాధు గోపాలకృష్ణ, గజ్జల వెంకటేశ్వర రెడ్డి, వెంకట జనార్దన్ రెడ్డి వివిధ ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

పోలీసు చట్టం 30ని రద్దు చేయాలి

కడప ఏడురోడ్లు, అక్టోబరు 2, ప్రభాతవార్త:

రాజ్యాంగంలోని అధికారణ 19లోని భావవ్యక్తీకరణ హక్కును, నిరసనలు తెలిపే హక్కులను కాపాడాలని ఆదివారం గాంధీ జయంతి సందర్భంగా కడప దిశ పోలీసు స్టేషన్ వద్ద ఉన్న 1వ గాంధీ బొమ్మ వద్ద సీపీఐ, సీపీఎం, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో పోలీసు 30 పీడీ చట్టానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పోలీసులు బూట్లకు పాలీష్ చేసి వినూ త్నంగా నిరసనను వ్యక్తం చేశారు. సీపీఐ కడప జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గాలి చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కారు ఆంజనేయులు, జిల్లా సమితి సభ్యులు, కామ్రేడ్ సావంత్ సుధాకర్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ వేణుగోపాల్, కామ్రేడ్ బాదుల్లా, సీపీఎం నగర కార్యదర్శి కామ్రేడ్ రామ్మోహన్, జిల్లా కమిటటీ సభ్యుడు కామ్రేడ్ దస్తగిరిరెడ్డి, టీడీపీ నాయకులు హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, అమీర్ బాబు, జిలానీబాషా, మాస, శేఖర్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చెత్త పన్ను కోసం శాంతియుతంగా పోరాటం చేస్తాం

– సీపీఎం కడప నగర కార్యదర్శి రామమోహన్

కడప ఏడురోడ్లు, అక్టోబరు 2, ప్రభాతవార్త:

జాతిపిత మహాత్మ గాంధీ ఇచ్చిన స్ఫూర్తితో చెత్త పన్ను రద్దు చేసే వరకు శాంతియుతంగా పోరాటాన్ని కొనసాగిస్తామని సీపీఎం కడప నగర కార్యదర్శి ఎ.రామమోహన్ పేర్కొన్నారు. ఆదివారం కడప నగరంలోని వన్‌టౌన్ ఎపోలీసు స్టేషన్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి సీపీఎం నేతలు చెత్త పన్ను రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రామమోహన్ మాట్లా డుతూ మహాత్మా గాంధీ స్వాతంత్ర్యం కోసం శాంతియుతంగా పోరాడారని అదే స్ఫూర్తితో కడప నగరంలో చెత్త పన్ను రద్దు కోసం సీపీఎం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు చంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరిరెడ్డి, శ్రీనవాసులురెడ్డి, హేతువాద సంఘం జిల్లా కార్యదర్శి సీఆర్వీ ప్రసాద్ రావు, లోక్ సత్తా నాయకులు కృష్ణ, సీపీఎం నాయకులు గజ్జల నారాయణరెడ్డి, మహబూబ్‌తార, ఎంఆర్ నాయక్, ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

గాంధీ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

కడప వైద్య విభాగం, అక్టోబరు 2, ప్రభాతవార్త:

స్వాతంత్ర్య పోరాటంలో జాతిని ఏకం చేసి పోరాడిన మహాత్మా గాంధీ స్ఫూర్తి ప్రస్తుతం ఎంతో అవసరమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు తెలిపారు. అక్టోబరు 2 మహాత్మా గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రిల జయంతిని పురస్కరించుకొని ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర నాయకులు వెంకట రమణారెడ్డి, ఎన్ఎస్‌యూఐ బొజ్జా తిరుమలేష్, జోడు నాగరాజు, గాండ్ల కృష్ణమూర్తి, కోపూరి శ్రీనివాసులు, జిల్లా నేతలు కుళాయప్ప, శ్యామలదేవి, సాదిక్ అలలీ, మల్లికాబేగం, ఆనంద్, అరుణ, వేణుగోపాల్, లోకేశ్వరి, సంతోషమ్మ, గౌరీ, సూర్యుడు సత్యం పాల్గొన్నారు.

టీడీపీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడి కార్యాలయం ప్రారంభం

కడప వైద్య విభాగం, అక్టోబరు 2, ప్రభాతవార్త:

కడప నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఆదివారం టీడీపీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నాదెళ్ల దస్తగిరి కార్యాలయాన్ని టీడీపీ నగర అధ్యక్షుడు సానపు రెడ్డి శివకొండారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. సామాన్య కార్యకర్త దస్తగిరిని బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా పట్టం కట్టడం టీడీపీకే సాధ్యమన్నారు. కష్ట నష్టాల్లో పార్టీ వెన్నంటి ఉన్న కార్యకర్తలను టీడీపీ గుర్తిస్తుందన్నారు. ఆ దిశగా దస్తగిరి సేవలను గుర్తించిన చంద్రబాబు నాయుడు బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా నియమించారన్నారు. రాబోవు ఎన్నికల్లో బీసీ, ఎస్టీ, ఎస్సీలు అందరూ ఒక తాటిపై నడిచి టీడీపీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాదెళ్ల దస్తగిరి నగర ఉపాధ్యక్షులు లింగాల శివ కొండయ్య, 15వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండా సుబ్బయ్య, అహ్మద్, నగర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి అశోక్‌కుమార్, మైనార్టీ నగర అధ్యక్షుడు ఇమ్రాన్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొమ్ములపాటి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

పెండ్లిమర్రి, అక్టోబరు 2, ప్రభాతవార్త:

మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా ఎంపీడీవో అల్తాఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ గాంధీ మహాత్ముడు దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటాలను వివరించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సరస్వతి దేవి అలంకారంలో అసర్ల గంగమ్మ

గాలివీడు, అక్టోబర్ 2ప్రభాతవార్త:

మండలంలోని గాలివీడు గ్రామం నడిమి పల్లె, బలిజపల్లెల మధ్య పవిత్ర కుశావతి నదీ తీరాన వెలసిన శ్రీ అసర్ల గంగమ్మ ఆలయంలో శరన్నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగు తున్నాయి. ఆదివారం ఉదయం వేద పండితులు నాగఫణి కిషోర్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి వేడుక లలో భాగంగా ఏడవ రోజు అమ్మవారు సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బక్తులకు అన్నదాన కార ్యక్రమం నిర్వహించారు. భక్తులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సరస్వతిదేవిగా అమ్మవార్ల దర్శనం

పులివెందుల రూరల్, అక్టోబరు 02, ప్రభాతవార్త :



పులివెందులలోని అమ్మవారిశాల, అంకాలమ్మ తల్లి, సత్యసాయి ఆలయాల్లో దసరా ఉత్సవాలు వేడుకగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం ఆయా ఆలయాల్లో అమ్మవారిని సరస్వతిదేవిగా అలంకరించి భక్తులకు దర్శింపచేశారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల రూరల్, అక్టోబరు 02, ప్రభాతవార్త :

పులివెందుల శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పట్టాభి జ్యువెలర్స్ సహకారంతో కళా నిలయం శిష్య బృందంచే జానపద, శాస్త్రీయ, వెస్ట్రన్ డ్యాన్సులు వేశారు. కార్యక్రమం

ప్రొద్దుటూరులో రతనాల వెంకటేశ్వరస్వామి ఆలయంలో శరదాదేవి అలంకారలంలో అమ్మవారు.
శివాలయంలో సరస్వతీదేవి అలంకారంలో అమ్మవారు

మహాత్ముని మార్గం బావితరాలవారికి వరం

కన్వీనర్ మల్లికార్జు రెడ్డి

గోపవరం,అక్టోబర్ 2 ప్రభాతవార్త;

మహాత్ముని మార్గం బావి తరాల వారికి వరం అని మండల కన్వీనర్ జి,మల్లికార్జునరెడ్డి అన్నారు.మండలంలోని గోపవరం సచివాలయం వద్ద ఆదివారం ఘనంగా గాంధీ జయింతి వేడుకలను నిర్వహించారు.మహాత్ముని చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులను అర్పించారు.అనంతరం ఆయన తోపాటు సతీమణి ఎంపిటిసి సరస్వతమ్మ కూడా పలు అంశాలపై ప్రసంగించారు.కార్యదర్శి విజయకుమార్ ఆద్వర్యంలో కార్యక్రమం జరిగింది.పరిశుబ్రత ప్రణాళిక విషయాలపై చర్చ జరిగింది.స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం విషయంలో ఆ గ్రామ ప్రజలు ఆనందోత్సాహాలను వ్యక్తం చేసారు.ప్రతి ఒక్కరూ సుబ్రతను పాటించి ఆరోగ్యాన్ని మెరుగు పరచుకోవాలని పిలుపునిచ్చారు.

అంగరంగ వైభవంగా అమ్మవారి ఆలయంలో దసరా వెడుకలు

గోపవరం,అక్టోబర్ 2 ప్రభాతవార్త;

మండలంలోని మదకలవారిపల్లెకు సమీపాన వెలసిన శ్రీ రాజరాజేశ్వరమ్మ ఆలయంలో ఆదివారం అంగరంగ వైభవంగా ఏడవ రోజు దశరా ఉత్సవాలను నిర్వహించారు.చదువుల తల్లి సరస్వతీ మాత అంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు.పరిసర గ్రామాలనుంచి అదిక సంఖ్యలో భక్తులు హాజరై కన్నుల పండుగగా అమ్మ వారిని దర్శించుకొని ఆనందోత్సాహాలను వ్యక్తం చేసారు. అదే విదంగా భక్తుల కోర్కెలను తీర్చే రాజరాజేశ్వరీ అమ్మవారు ఇక్కడ దర్శనం కావడం తమ అదృషం అని పరిసర గ్రామీణులు పేర్కొంటుంన్నారు.చదువుల లల్లి రూపంలో దర్శనం చేసుకొన్న ప్రజలందూ తీర్ద ప్రసాదాలను స్వీకరించారు.అదే విదంగా సోమ,మంగ్ల వారాలల్లో జరిగే ప్రత్యేక కార్యక్రమాలకు భక్తులు హాజరై అమ్మ వారి కృపకు పాత్రులు కాగలరు.

చంద్రమౌళిశ్వరాలయంలో దుర్గామాతకు క్షీరాభిషేకం

తంబళ్లపల్లె, అక్టోబరు 2, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె పంచాయతీలోని చంద్రమౌళి ఈశ్వర ఆలయంలో ఆదివారం దసరా ఉత్సవాల్లో భాగంగా 6వ రోజు దుర్గామాతకు క్షీరాభిషేకం వైభవంగా జరిగింది. ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు అమ్మవారికి క్షీరాభిషేకం, చందన గంధం, కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహిళలు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ఆకు పూజలు, దూప దీప నైవేద్యాలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. అనంతరం దుర్గామాత స్తోత్రాలను పటించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి కోసువారిపల్లె పంచాయతీలోని పలు గ్రామాల నుంచి మహిళలు పెద్దఎత్తున పాల్గొనడం విశేషం.

మహాత్మాగాంధీ జాతీయ అవార్డు అందుకోవడం అభినందనీయం

ఓబులవారిపల్లె, అక్టోబరు 2, ప్రభాతవార్త:

మహాత్మాగాంధీ జాతీయ అవార్డు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మారే సుకుమార్ అన్నారు. హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్‌గా కరోనా సమయంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతూ కబడ్డీ, క్రికెట్ తదితర ఆటలను ప్రోత్సహించి అదే సంస్థలో జాతి ఉపాధ్యక్షులుగా ఎన్నికై సమాజ సేవలను గుర్తించిన ఆరాధన వెల్ఫేర్ సొసైటీ వారు అక్టోబరు 2న మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రకాశం జిల్లా మార్కాపురం ప్రైవేటు ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మహాత్మా గాంధీ జయంతి పురస్కారాల్లో భాగంగా మారే సుకుమార్‌కు ఈ అవార్డు అందజేయడం ఎంతో అభినందనీయమని పలువురు క్రీడాకారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇలాంటి ఎన్నో పురస్కారాలు అందుకొని ముందు ముందు సమాజ సేవకు ఉపయోగపడతారని ప్రొడ్యూసర్ గౌతంరాజు, సుప్రీంకోర్టు, హైకోర్టు అడ్వకేట్ వరప్రసాద్ తదితరులు అభినందించారు.

జనసేవా దల్ సైనిక్ రక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ఓబులవారిపల్లె, అక్టోబరు 2, ప్రభాతవార్త:

రైల్వేకోడూరు బాలికల వసతి గృహ ఆవరణలో ఆదివారం నిర్వహించిన జనసేవాదళ్ సైనిక్ రక్షణను ప్రతి యువకులు సద్వినియోగం చేసుకొని వాటి ద్వారా రక్షణ పొందాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఐ నాయకులు అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మతోన్మాధ పార్టీల పోకడలు పెచ్చుమీరుతున్నాయని దేశభక్తి కలిగి నిరంతరం వివిధ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ ప్రజల సంక్షేమానికి కృషి చేస్తూ ప్రజల ప్రేమాభిమానలు చూరగొంటున్న ఏకైక సంస్థ జనసేవాదళ్ అన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు శంకరయ్య, సీపీఐ చిన్నయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్టలోముగిసిన ప్రజాపోరు కార్యక్రమం

ఒంటిమిట్టఆక్టోబం2ప్రభాతవార్త:

బిజెపీ ఆద్వర్యంలో నిర్వహించిన ప్రజాపోరు కార్యక్రమం ముగిసింది..వైసిపి ప్రభుత్వం ఆవినీతి అభివృద్ధి నిరోధక ప్రజా వ్యతిరేక పాలన పై ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం తో ఈ కార్యక్రమం ముగిసింది.ముగింపు కార్యక్రమాన్ని స్దానిక దుర్గమ్మ ఆలయం వద్ద సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల బిజెపి ఆద్యక్షుడు బాలరాజు శివరాజు, రామయ్య,సుబ్బరామయ్య,వెంకట నరసయ్య, చలపతి,కృష్ణారెడ్డి, రమణ తదితరులుపాల్గొన్నారు.

అనాథలకు దుప్పట్లు పంపిణీ

రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 2 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని విపిఆర్‌కండ్రిక అనాథ ఆశ్రమంలో నిర్వాహకురాలు, మాజీ సర్పంచ్ పుష్పలత ఆధ్వర్యంలో బిజెపి నాయకులు గడ్డం చెంగల్‌రాజు, జయప్రకాష్‌వర్మ, వాకచర్ల సుబ్బారావు ఆధ్వర్యంలో అనాధలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజి జన్మదినాన్ని పురస్కరించుకొని పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అనాధ ఆశ్రమ నిర్వాహకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటికోసం రెండు బోర్లు ఏర్పాటు

పెద్దతిప్పసముద్రం, అక్టోబర్ 2 ప్రభాతవార్త:

నూతనంగా పేదలకు మంజూరైన కాలనీల్లో నిరుపేదలకు తాగునీటి సమస్య తీర్చేందుకు రెండు బోర్లు ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ శ్రీదేవి రామక్రిష్ణ తెలిపారు. మండలానికి చెందిన రావూరివారిపల్లె గ్రామ పంచాయితీలోని కాయలవాండ్లపల్లె, రావూరివారిపల్లె గ్రామాల్లో నూతనంగా రెండు బోర్లు వేశారు. దీని నుంచి నీరు పుష్కలంగా నీరు పడ్డాయి. ఇళ్ళనిర్మాణంలో పనులు జరుగుతున్న వివిధ రకాల నిర్మాణ దశల్లో ఉన్న ఇండ్లు నీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రావూరివారిపల్లెలో స్థానిక సచివాలయ ఎస్‌సి కాలనీ వాసులకు ఒక బోరును ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ శ్రీదేవి రామక్రిష్ణ తెలిపారు.కార్యక్రమంలో వైస్ ఎంపిపి పుష్ప క్రిష్ణవేణి రాజారెడ్డి, అర్‌డబ్ల్యుఎస్ హరి, మెకానిక్ చంద్రశేఖర్, ఉపసర్పంచ్ రామచంద్ర,సిబ్బంది పాల్గొన్నారు.

మిట్స్‌కళాశాలలో గాంధీ జయంతి

కురబలకోట, అక్టోబర్ 2 ప్రభాతవార్త :

కురబలకోట మండలం అంగళ్ళుకు సమీపాన ఉన్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గాంధీ జయంతి ఆధివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజేష్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజేష్ మాట్లాడుతూ జాతిపిత గాంధీ గురించి విద్యార్థులకు వివరించారు. ఆయన మన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. గాంధీజి అడుగుజాడల్లో నడవాలని సూచించారు.కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న వైసీపీ

వేంపల్లె, అక్టోబరు 02, ప్రభాతవార్త :

పంచాయతీరాజ్ వ్యవస్థను వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి, టీడీపీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు షబ్బీర్‌వలి అన్నారు. ఆదివారం గాంధీ జయంతి సందర్భంగా టీడీపీ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి, టీడీపీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు షబ్బీర్‌వలిలు మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ కోసం భారత రాజ్యాంగం గ్రామ పంఆయతీలను నెలకొల్పిందని చెప్పారు. పంచాయతీ నిధులను వైకాపా ప్రభుత్వం అడ్డగోలుగా దోచేస్తోందని విమర్శించారు. గ్రామాలను అభివృద్ధి చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం నుండి విడుదల అయ్యే నిధులను స్వలాభం కోసం దారి మళ్లించడమే కాకుండా సర్పంచులకు అధికారం లేకుండా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్, యూనిట్ సభ్యుడు పాపిరెడ్డి, బీసీ మండల కార్యదర్శి వెంకట శివ, రాఘవ, పవన్, ఇర్ఫాన్, శంకర్, రమేష్ పాల్గొన్నారు.

బాస్ నూతన కార్యవర్గం సమస్యలపై విజృంభించండి

– జిల్లా బాస్ కన్వీనర్ ముత్యాల మోహన్

తంబళ్లపల్లె, అక్టోబరు 2, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గంలో బాస్ (భారతీయ అంబేద్కర్ సేన) నూతన కార్యవర్గ సభ్యులు కుల మతాలకతీతంగా ప్రజా సమస్యలపై విజృంభించాలని బాస్ జిల్లా కన్వీనర్ ముత్యాల మోహన్ పిలుపునిచ్చారు. ఆయన ఆద్వర్యంలో ఆదివారం జూనియర్ కళాశాలలో నియోజకవర్గ బాస్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. తంబళ్లపల్లె నియోజకవర్గం అధ్యక్షుడుగా పీటీఎం రామచంద్ర, ఉపాధ్యక్షులు రామకృష్ణ, సుధాకర్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, సహాయ కార్యదర్శి కదిరప్ప, కోశాధికారిగా శ్రీనివాసులు, ప్రచార కార్యదర్శులుగా మాధవ, గంగన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీగా హరి, సోషల్ మీడియా కన్వీనర్ రాణా, ప్రతాప్, కార్యదర్శులు నరసింహులు, మారప్ప, శ్రీనివాసులు, రామప్ప, నరసింహులు, సునీల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కోకన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు, మాజీ జిల్లా నాయకులు సచిన్, ఎరుకలప్ప, నియోజకవర్గ మాజీ అధ్యక్షులు సింగన్న, యువ నాయకులు సయ్యద్, బాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లెలో ఘనంగా గాంధీజీ జయంతి

తంబళ్లపల్లె, అక్టోబరు 2, ప్రభాతవార్త:

తంబళ్లపల్లెమండలంలో ఆదివారం గాంధీజీ జయంతి వేడుకలు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ఎంపీడీవో కార్యాలయంలో మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, పోలీసు స్టేషన్‌లో ఎస్సై శోభారాణి, తహసీల్దారు కార్యాలయంలో వీఆర్ఓ రమణ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు గాంధీజీ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని దేశ స్వాతంత్ర్యం కోసం జైలు కెళ్లిన ఆలయ చిరస్మరణీయుడని కొనియాడారు. నేటి యువత గాంధీ ఆదర్శంతో గ్రామ స్వరాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద్‌కుమార్, ఎంపీటీసీలు, సర్పంచులు శ్రీనివాసులు, మౌలాలి, విజయలక్ష్మి, సుధాకర్‌రెడ్డి, అదికారులు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాలూకా పరిధిలో అక్రమ మద్యం పట్టివేత

– ఒకరు అరెస్ట్

కడప క్రైం, అక్టోబరు 2, ప్రభాతవార్త:

కడప తాలూకా పోలీసు స్టేషన్ పరిధిలోని నబీకోట ఏరియాలో గల డీఎస్ఆర్ ఆయిల్ మిల్లు వెనక వైపున ఆదివారం పోలీసులు దాడులు నిర్వహించి అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేశారు. తాలూకా ఎస్సై ఎస్‌కేఎం హుసేన్ వివరాల మేరకు జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు దాడులు నిర్వహించామని దాడుల్లో వెంకట సుబ్బయ్య అనే వ్యక్తి అక్రమ మద్యం విక్రయిస్తుండడంతో అరెస్టు చేశామన్నారు. అతని వద్ద నుంచి 38క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

10 మద్యం బాటిళ్లు స్వాధీనం

దువ్వూరు, అక్టోబరు 2, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులో 10 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కేసీ రాజు తెలిపారు. జయమ్మ అనే మహిళ మద్యం విక్రయిస్తుండడంతో సిబ్బందితో కలిసి దాడులు చేసి ఆమెను అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పిటిఎంలో గాంధీ జయంతి

పెద్దతిప్పసముద్రం, అక్టోబర్ 2 ప్రభాతవార్త :

జాతిఫిత గాంధీజి జయంతి వేడుకలు ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలు పిటిఎంలోని ఎంపిడిఓ కార్యాలయం, గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో మహాత్మగాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి మహమ్మద్ మాట్లాడుతూ అహింసామార్గాన్ని అనుసరించి మన దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించడంలో కీలకపాత్ర పోషించిన గొప్ప మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మహమ్మద్‌తో పాటు ఎంపిడిఓ గిరిధర్‌రెడ్డి, సర్పంచ్ తమక శంకర్, ఏపిఎం సాంబశివ, ఉపసర్పంచ్ ఆరీఫ్, ఎంపిటిసి కార్యం చంద్ర, సంఘమిత్రస భ్యులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని అన్ని సచివాలయాల్లో, గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది మహాత్మ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

అంగళ్ళులో గాంధీ జయంతి

వినూత్న రీతిలో మోకాళ్ళపై కూర్చోని నివాళులు

కురబలకోట, అక్టోబర్ 2 ప్రభాతవార్త :

మండలంలోని అంగళ్ళులో 153వ గాంధీ జయంతిని అన్నమయ్య జిల్లా బిసిసెల్ అధ్యక్షులు పి.సురేంద్రయాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా మోకాళ్ళపూ కూర్చోని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం నుంచి హింసను దూరం చేయాలని, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను విడనాడి గాంధీ ఆశయాలు కొనసాగించాలని తెలిపారు. ముందుగా గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి మోకాళ్ళపై నిలబడి వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకపాలనను అణిచివేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ సర్పంచ్ రుద్ర బాలక్రిష్ణ, మాజీ ఎంపిపి తిమ్మరాయుడు, సీనియర్ నాయకులు జి.రామచంద్రారెడ్డి, తెలుగుయువత ప్రధాన కార్యదర్శి అయూబ్, రాజంపేట పార్లమెంటు కార్యదర్శి మోహన్‌రెడ్డి, రామాంజనేయులు, క్రిష్ణప్ప, ఆలంవల్లి పాల్గొన్నారు.

శ్రీ సరస్వతిదేవి అలంకరణలో అమ్మవారు

మదనపల్లె, అక్టోబర్ 2 ప్రభాతవార్త :

దసరా మహోత్సవంలో భాగంగా ఆదివారం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి ఆలయంలో అమ్మవారిని శ్రీ సరస్వతిదేవి అలంకరణలో పూజించారు. అమ్మవారికి సోసైటికాల ప్రాంత భక్తులు ఊరేగింపుగా మేళతాళాలతో ఊరేగింపుగా అమ్మవారికి సారే తీసుకొని గుడిలో సమర్పించి శ్రీ వాసవీ శ్రీ సరస్వతీదేవి అలంకరణ చేసి దర్శించుకొన్నారు. ఉదయం 6గంటలకు సుప్రపాత సేవతో ప్రారంభించి భక్తులు పూజాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గత ఆరు రోజులుగా దసరా మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం, మహిళా సంఘం, యువజనసంఘం, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు జరిగాయి.

మహాత్మగాంధీ జీవితం ఆదర్శనీయం అనుసరణీయం

ఆర్డీఓ ఎంఎస్.మురళి

మదనపల్లె, అక్టోబర్ 2 ప్రభాతవార్త:

జాతిఫిత గాంధీ జీవితం అందరికి అదర్శనీయమని అనుసరణీయమని గాంధీజయంతి సందర్భంగా ఆర్‌డిఓ మురళి అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక సబ్‌కలెక్టరేట్ ఆవరణంలో గాంధీకి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ మహాత్మగాంధీ 1869 అక్టోబర్ 2న గుజరాత్‌లోని పోరుబందర్ అనే కుగ్రామంలో జన్మించారని అనేక స్వాతంత్రోద్యమ కార్యక్రమాలలో పాల్గొని అహింసా మార్గాన స్వాతంత్ర్య ఫలాలు అందించిన గొప్ప మహనీయులన్నారు. ఆంగ్లేయుల పాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన అనేకమంది నాయకులలో గాంధీ అగ్రగణ్యుడని అందుకే ఆయన ప్రజల మదిలో చిరస్థాయిగా మహాత్ముడు జాతిఫిత అయ్యారని తెలిపారుర. సత్యం, అహింస గాంధీ నమ్మే సిద్దాంతమూలాలన్నారను. నేటి యువత గాంధీని ఆదర్శంగా తీసుకొని తమ దైనందిన జీవితంలో ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు.కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ కార్యాలయం ఏఓ శేషయ్య, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీజి కన్న కలలు సాకారం చేద్దాం

జడ్పిటిసి, ఎంపిపిలు

కురబలకోట, అక్టోబర్ 2 ప్రభాతవార్త :

గాంధీజీ కన్న కలలు సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై సాగాలని జడ్పిటిసి బైసానిజ్యోతి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిపి దస్తగిరిసాబ్‌లు అన్నారు. గాంధీజి జయంతిని కురబలకోట ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించారు. గాందీజి చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపూజీ త్యాగలను స్మరించుకోంటూ వారి అడుగుజాడల్లో నడిచి ఆయన కన్న కలలు దేశంకోసం కృషిచేయాలన్నారు.కార్యక్రమంలో ఎంపిడిఓ దిలీప్‌కుమార్, వైస్ ఎంపిపి రమణారెడ్డి, కోఆప్షన్ మెంబర్ యసానుల్లా, నాయకులు ముస్తక్, బండి రాజశేఖర్, రహీంసాబ్, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

కమలాపురం, అక్టోబరు 2, ప్రభాతవార్త:

కమలాపురం రైల్వే గేట్ సమీపంలో ఆదివారం అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు కమలాపురం ఎస్సై చిన్న పెద్దయ్య తెలిపారు. ఆయన వివరాల మేరకు తమ సిబ్బందికి రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద ఉన్న 200 క్వార్టర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామన్నారు.

మైనార్టీ విద్యార్థుల ఉపకార వేతనాల దరఖాస్తులు ఆహ్వానం

కడప ఏడురోడ్లు, అక్టోబరు 2, ప్రభాతవార్త:

కేంద్ర మైనార్టీ మంత్రిత్వశాఖ ద్వారా మైనార్టీ విద్యార్థులకు అందించే ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్, ఎంసీఎం ఉపకార వేతనాలు మంజూరు చేస్తున్నారని, జిల్లాలోని అర్హులైన మైనార్టీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రీ మెట్రిక్ విద్యార్థులు ఈనెల 15వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పోస్టు మెట్రిక్, ఎంసీఎం ఉపకార వేతనాలకు ఈనెల 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

విఆర్‌పిఎస్ నాయకులు నిరసన

మదనపల్లె, అక్టోబర్ 2 ప్రభాతవార్త:

వాల్మీకుల ఎస్‌టి జాబితా పునరుద్దరణ కోసం వాల్మీకి సంఘ నాయకులు ఈశ్వరయ్య చేపట్టిన సత్యాగ్రహదీక్షకు విఆర్‌పిఎస్ మద్దతు ఇస్తూ మదనపల్లెలో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పొదల నరసింహులు మాట్లాడుతూ వాల్మీకి జయంతిని ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటిస్తూ, వాల్మీకిబోయలను ఎస్‌టి జాబితాలో పునరుద్దరణ చేసే వరకు అధికారికంగా వాల్మీకి జంయతిని బహిష్కరిస్తామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో విఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంపల గంగరాజు, ఉపాధ్యక్షులు బొగ్గిటి క్రిష్ణమూర్తి, అధికార ప్రతినిధి నాగవేణి, గోవిందు, ట్రెజరర్ మేకల విజయమోహన్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సరోజమ్మ, కమలమ్మ, చెన్నం వెంకటరమణలు పాల్గొన్నారు.

నీరుగట్టువారిపల్లెలో ఆటోస్టాండ్ ప్రారంభం

మదనపల్లె, అక్టోబర్ 2 ప్రభాతవార్త:

మదనపల్లె నీరుగట్టువారిపల్లె మయాబజార్‌లో సిఐటియు ఆటోస్టాంట్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సిఐటియు నాయకత్వంలో కార్మికులందరూ ఏకమై సమస్యల పరిష్కారానికి పోరాడాలని సూచించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసన చేపట్టాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు ముందుగా జాతిఫిత గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మతాన్ని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగిస్తూ ప్రజలను విభజించి పాలిస్తున్న ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలన్నారు. కార్మికులను ఇబ్బందిపలు చేసే ట్రాన్స్‌పోర్టు బిల్లును ఉపసంహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మిక నాయకులు తిరుపాల్, శ్రీరాములు, సురేంద్ర, విజయకుమార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారులచే డిఎస్‌పి సమావేశం

మదనపల్లెక్రైం అక్టోబర్ 2 ప్రభాతవార్త:

పట్టణంలోని అప్పారావు వీధి వ్యాపారులు, హామాలీలు, రాజకీయ నాయకులతో డిఎస్‌పి రవిమనోహరాచారి ఆదివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ అప్పారావువీధి, అప్పారావుతోట, త్యాగరాజవీధిల గుండా వెళ్ళాలంటే ట్రాఫిక్ సమస్య జరిలంగా మారిందని ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. బెంగుళూరు బస్టాండు నుంచి అప్పారావు వీధికి ఓ మార్గం, పార్కింగ్ ప్రత్యామ్నాయంగా సోమవారం పశ్చిమవైపు, మరుసటిరోజు తూర్పువైపుగా ఉంచుకోవాలన్నారు. ఇక వ్యాపార వ్యక్తులు లోడ్, అన్‌లోడింగ్ రాత్రి 8గంటలనుంచి ఉదయం 7.30గంటల వరకు అనుమతించడం జరుగుతుందన్నారు. నేటినుంచి ఈ ట్రాఫిక్ నిబంధనలు అమల్లోకి రానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అప్పారావువీధికి చెందిన పలువురు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

కలికిరిలో ఘనంగా గాంధీ జయంతి

కలికిరి, అక్టోబర్ 2 ప్రభాతవార్త :

మండలంలో ఆదివారం జాతిఫిత మహాత్మగాంధీ జయంతి వేడుకలు ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల ఎంపిపి నూర్‌జహాన్, జడ్పిటిసి పద్మజ లోకవర్ధన్, వైసిపి నాయకులు కలికిరిక్రాస్ నాలుగుర

మహాత్ముడి 153వ జయంతి, లాల్‌బహదూర్‌శాస్త్రి118వ జయంతి సందర్భంగా ఎస్పీ ఘన నివాళి

కడప క్రైం, అక్టోబరు 2, ప్రభాతవార్త:

జాతిపిత మహాత్మా గాంధీ 153వ జయంతి, భారత రత్న లాల్ బహదూర్ శాస్త్రి 118వ జయంతి సందర్భంగా ఆదివారం కడప జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అహింసనే ఆయుధంగా చేసుకొని బ్రిటీష్ వారిని ఎదిరించి, శాంతియుతంగా పోరాడి దేశానికి స్వాతంత్ర్యం అందించి చరిత్రలోనే గొప్ప వ్యక్తిగా, జాతిపితగా నిలిచారని కొనియాడారు. భారతరత్న దేశ 2వ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి సేవలు స్ఫూర్తిదాయకమని జైజవాన్, జై కిసాన్ నినాదంతో జవాన్లు, రైతుల గుండెల్లో ధైర్యం నింపి దేశ భవిష్యత్తును నిర్మించిన ఆదర్శమూర్తి అని ఎస్పీకొనియాడారు. దేశ సేవే లక్ష్యంగా ఆయన నడిచిన బాట సదా అనుసరణఈయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ రమణయ్య, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్లు వెంకటకుమార్, రామచంద్ర, ఆర్ఐలు శ్రీనివాసులు, మహబూబ్‌బాషా, కడప టఉటౌన్ సీఐ సయ్యద్ హాసం, స్పెషల్ బ్రాంచి, ఏఆర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారిశాల పూజల్లో ఎమ్మెల్యే కొరముట్ల

రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 2 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని అమ్మవారిశాలలో ఆర్యవైశ్యులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, పంజం సుకుమార్‌రెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయిలను ఘనంగా సన్మానించారు. శరన్నవరాత్రులు సందర్భంగా ఆర్యవైశ్యులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో వీరిని ఆహ్వానించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి సన్మానించారు. ముఖ్యంగా ప్రతియేటా శరన్నవరాత్రులను పురస్కరించుకొని కొరముట్ల శ్రీనివాసులు, తోట శివసాయిలను ఆహ్వానించి సన్మానించడం ఆనవాయితిగా జరుగుతుందని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కామిశెట్టి పార్థసారధి తెలిపారు. ముఖ్యంగా భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని దాదాపు 2 వారాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో గునిశెట్టి రమేష్, కలువ మురళి, శరత్, పెడబల్లె సుందర్‌రాజా, కలపాటి శ్రీధర్, మేడా వెంకటసుబ్బయ్య, కొప్పరపు నరసింహులు, కొప్పరపు అరవింద్, మల్లెంకొండు సురేష్, ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీ దేవి అలంకారంలో అమ్మవారు

బద్వేలు అర్బన్, అక్టోబరు 02 ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి దేవస్థానంలో దసరా శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా ఆదివారం స్వామివారికి వేద పండితులు ఓరుగంటి సీతారామశర్మ ఆధ్వర్యంలో అర్చకులు ప్రసాద్ (అప్పి) స్వామివారికి అభిషేకం, సహస్ర నామార్చన, పలు రకాల విశేష పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి సరస్వతీ దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులు తీర్చుకోవడం జరిగింది. ప్రత్యేక ఉభయదాతలు పరిటాల వెంకట సుబ్బయ్య, సతీమణి వెంకట రత్నమ్మ, కుమారుడు వెంకటేశ్వర్లు, సతీమణి సుబ కుటుంబ సభ్యులు,ఉభయదారులుగా పబ్బతి చంద్రశేఖర్, సతీమణి వసంత లక్ష్మీ ఉయభదారులతకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజ లు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు దేవతి సురేంద్ర, వైస్ ప్రెసిడెంట్లు తిరువీధి లక్ష్మణ్‌రావు, వడ్లపూటి నాగభూషణం, ఓబులశెట్టి సుబ్బరాయుడు, సెట్రకరి ఇమ్మడిశెట్టి సత్యనారాయణ, ట్రెజరర్ దేవతి పెద్ద మల్లిఖార్జున, జాయింట్ సెక్రటరీలు ఆంజనేయులు, సుధాకర్‌తో పాటు, భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆర్యవైశ్య యువజన సంఘం కమిటీ ప్రెసిడెంట్ చిన్ని సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ప్రొద్దుటూరు సాయి కార్తీక్, సెక్రటరి గూడూరు తరుణ్, గౌరవ అధ్యక్షులు, ఫౌండర్ పత్తి సాయి పవన్, అడ్వైజర్ మిట్టా సాయి కుమార్, కొప్పరపు తరుణ్, ట్రెజరర్ ఓరుగంటి సాహస మిత్రతో పాటు పలువురు యువజన సంఘం నాయకులు, మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లక్ష్మీదేవి, వైస్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి నాగమణి, సెక్రటరి తిరువీధి స్వప్న, స్పీకర్ దేవతి లలిత, జాయింట్ సెక్రటరి వడ్లపూటి విజయలక్ష్మీ, పత్తి లత, సూరే రేష్మా దేవి, మదళ్ళపల్లె శిరీష, పత్తి కళావతి, నేతి లక్ష్మీదేవి, జూటూరు కామాక్షితో పాటు పలువురు కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మదళ్ళపల్లె వాసు, ఇమ్మడిశెట్టి నరసింహారావు, యల్లనూరు వెంకట రమణ, సగళా సుబ్బరాయుడు, పేరూరు వెంకట నాగపణీంద్ర, చిన్ని శివ శ్రీనివాసులు, ఓలేటి వెంకట రమణ, చిన్ని శ్రీనివాసులు భక్తులు పాల్గొన్నారు.

సరస్వతిదేవి ఆలంకారంలో అమ్మవారు

ఒంటిమిట్ట అక్టోబర్2ప్రభాతవార్త:

మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని కన్యకాపరమేశ్వరీ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా ఆదివారం సాయంత్రం ఆమ్మవారుసరస్వతి దేవి ఆలంకరంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆదివారం ఉదయ ం ఆమ్మ వారికి పంచామృతాభిషేకం, సమస్రనామార్చన పూజలు నిర్వహించారు. మంగళహారతి, తీర్థప్రసాదాలు పంఫిణీ చేశారు. ఆర్యవైశ్య సంఘంసభ్యులు పాల్గొన్నారు.

సరస్వతీదేవి అలంకారంలో దర్శనమిచ్చిన వాసవీ మాత

వైభవంగా గుడి ఉత్సవం

బద్వేలు అర్బన్, అక్టోబరు 02 ప్రభాతవార్త :

దసరా శరన్నరాత్రుల మహోత్సవాలలో భాగంగా ఏడవ రోజు ఆదివారం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్లు దర్శి వెంకటేశ్వర్లు, మున గా చల మయ్య, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ, ట్రెజరర్ ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్‌తో పాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి వైభవోపేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం కన్యకా పరమేశ్వరీ అమ్మవారికి పంచామృతాభిషేకం, చండీపారాయణ ము, కలశోత్సవము, బిందెసేవ, మూలా నక్షత్రం, దేవి భాగవతము, రుద్రాభిషే కం, నవగ్రహ జపంతో పాటు పలు రకాల విశేష పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు పగలు ఉభయదాతలకు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి విద్యాదాత, పుస్తక స్వరూపిణి, చదువుల తల్లి సరస్వతీదేవి అలంకారంలో వాసవీ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. శాశ్వత ఉభయదాతలు కీ॥శే॥ వురిమి సుబ్బరాయుడు, ధర్మపత్ని సావిత్రమ్మ, కీ॥శే॥ మేడా సురేష్ బాబు, ధర్మపత్ని విజయలక్ష్మి, కుమారులు సునీల్ కుమార్, ధర్మపత్ని శ్వేత, వీరి కుమారులు వెంకటనాగ గీతేష్, మేడా సుమన్‌కుమార్, మేడా సుధీర్ ధర్మప త్ని ప్రసన్న, రాత్రి ప్రత్యేక ఉభయదాతలు పెసల నాగరాజ, ధర్మపత్ని సునీత కుటుంబ సభ్యులకు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మ వారి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. అనంతరం అమ్మవారి గుడి ఉత్సవ కార్య క్రమాన్ని పలువురు భక్తుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. గుడి ఉత్సవంలో భారీ సంఖ్యలో భక్తాదులందరూ పాల్గొని కాయా కర్పూరం సమర్పిం చుకొని వారి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ, స్టేట్ ఉపాధ్యక్షులు కొండపల్లి దేవి, జిల్లా కమిటీ మెంబర్ దేవతి లలిత, దొంతంశెట్టి శిరీష, తులసి దేవి, బెస్తవేముల నాగ శిరీష, బచ్చు పార్వతమ్మతో పాటు పలువురు ఆర్యవైశ్య మహిళలు గుడి ఉత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దసరా ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం బిందెసేవలో వాసవీ మాత పట్టణంలోని భక్తులకు దర్శనమిచ్చారు.కార్యక్రమంలో పసుపుల రవి శంకర్, జొన్న లగడ్డ సుధాకర్, చాటకొండు వెంకటసుబ్బయ్య, కొలిశెట్టి సుబ్బారావుతో పాటు ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు గుబ్బా వెంకటసుబ్బయ్య, ఓలేటి సురేంద్ర, పైడిమర్రి సురేష్ బాబు, సొల్లేటి సుబ్బరాజా, తిరువీధి మురళీకృష్ణ, మదళ్ళపల్లె రాజేష్, పబ్బతి సత్యనారాయణ, సముద్రాల వెంకటేశ్వర్లు, జూటూరు వెంకట రవికుమార్, యల్లనూరు వెంకటరమణ, మాలేపాటి సురేష్,రమేష్ఆర్యవైశ్యవర్తకసంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కోదండరామ స్వామి ఆలయంలో ఆకట్టుకున్న తోటోత్సవం

బద్వేలు అర్బన్, అక్టోబరు 02 ప్రభాతవార్త :

దసరా శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా ఆదివారం పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో వెలసిన శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు పేర్ల జనార్ధన్‌రావు, గౌరవ అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, నూకల రెడ్డెయ్య, ఉపాధ్యక్షులు తులసి సుబ్రమణ్యం, సెక్రటరి గుబ్బా వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరి బచ్చు నాగేశ్వరరావు, ట్రెజరర్ కొండపల్లి సాయి కుమార్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులు తెలిపారు. దసరా ఉత్సవాలలో భాగంగా వేద పండితులు తంగి పవన్ కుమార్ శర్మ, లక్ష్మీ నారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో స్వామివారికి వివిధ రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించారు. సాయంత్రం అనంత పద్మనాభస్వామి శేషపాన్పు అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం రాత్రి తోటోత్సవం కార్యక్రమాన్ని కన్నుల పండువగా భక్తులను ఆకట్టుకునే విధంగా నిర్వహించడం జరిగింది. ప్రత్యేక ఉభయదాతలుగా యల్లనూరు వెంకట రమణ, ధర్మపత్ని హేమమాలిని, కుమారుడు వెంకట మోహన్, ధర్మపత్ని మౌనిక, అల్లుడు మట్టా వెంకటేష్, ధర్మపత్ని భాగ్యశ్రీ, కుమారులు రితేష్ సింహాతో పాటు పలువురు ఉభయదాతల కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో వివిధ రకాల విశేష పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సగళ నాగరాజ, యలకంటి సుబ్బరాయుడు, పబ్బతి చక్రపాణి, బ్రహ్మదండు వెంకటసుబ్బయ్య, చాటకొండు సుబ్బారావు, తోటంశెట్టి సతీష్, గొంట్లా శ్రీనివాసులు, వెంకట మధుబాబు, సత్యనారాయణ, మదళ్ళపల్లె సత్యం, జూటూరు సురేష్ బాబు భక్తులు పాల్గొన్నారు.

మానవత్వం మేడా కైవశం

1500 మంది తిరుమల భక్తులకు అన్నదానం

రాజంపేట, అక్టోబర్2ప్రభాతవార్త:

మానవత్వానికి మారుపేరు, రాజంపేట ఎం. ఎల్ ఏ. మేడ వెంకట మల్లికార్జున రెడ్డి అనడంలో ఏమాత్రం సంకోసం లేదు. ఆదివారం తిరుమలకు వెళుతున్న కాలినడక భక్తులకు ఆయన, రాజంపేట బైపాసులోని తన కార్యాలయం వద్ద ఆపి ఆశ్రయం ఇచ్చి స్వేద తీర్చచ్చారు. ఈ సందర్భంగా సుమారు 1500లమంది కి భోజనాలు ఏర్పాటు చేసి ఎం. ఎల్. ఏ దంపతులు వడ్డించారు. అనంతరం కాలినడకన వచ్చిన వారితో సమావేశమై, తిరుమల వెంకటేశ్వర స్వామిని కాలినడకన వెళ్ళి ధర్సించుకొనే బాగ్యం మీకు స్వామికలపించాదంటే, అంతకంటే పుణ్యం ఇంకొకటి లేదని భక్తులకు ఆకలి తీర్చి, ధైర్యాన్ని నింపిసాగానంపారు. ఈ కార్యక్రమం లో ఈ డిగ కార్పొరేషన్ డైరెక్టర్ చిధానందగౌడు, రాష్ట్ర డైరెక్టర్ గుళజార్ బాషా, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

వేంపల్లె, అక్టోబరు 02, ప్రభాతవార్త :

వేంపల్లె మండలంలోని తాళ్లపల్లెలో అక్రమ మద్యం పట్టుకున్నట్లు వేంపల్లె సీఐ సీతారామిరెడ్డి తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం ఎస్సై తిరుపాల్‌నాయక్, సిబ్బంది కలిసి తాళ్లపల్లెలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన గంగన్న వద్ద 80క్వార్టరు బాటిళ్లు, 19టెట్రా ప్యాకెట్లు అక్రమ మద్యం పట్టుకున్నట్లు తెలిపారు. స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆదర్శప్రాయుడు గాంధీజీ

వేంపల్లె, అక్టోబరు 02, ప్రభాతవార్త :

మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని వేంపల్లె శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ఆదివారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరు గాంధీజీని ఆదర్శంగా తీసుకోవాలని ఎండీ చేతన్‌రెడ్డి తెలిపారు.

గాంధీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి ః

నేటి తరం యువతి, యువకులు మహాత్మాగాంధీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి పాటుపడాలని వేంపల్లె గ్రామ పంచాయతీ సర్పంచి రాచనేని శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా గాంధీజీ ఎన్నో కలలు కన్నారని, ఆయన కలలను నెరవేరే ందుకు వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రజల ముంగిటకే ప్రభుత్వ పాలన అందజేసి మహాత్మాగాంధీ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు ఎంతగానో కృషి చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఈవో రవిశంకర్‌రెడ్డి, వార్డు సభ్యులు నరసింహగౌడ్, ముత్యాల ఆంజనేయులు, పోలేపల్లె గణేష్, గాలి హరిప్రసాద్, బండల షుకూర్, బికారి, సునీల్, మహేష్, వెంకటేష్, ఉమర్, షామీర్, బాలయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

మహనీయులకు ఘన నివాళి

మహాత్మ గాంధీ సేవలు చిరస్మరణీయం

– ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు

బద్వేలు అర్బన్, అక్టోబరు 02 ప్రభాతవార్త :

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి. సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ, మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చి న్న సుబ్బారావు, మాజీ సెక్రటరి ఉరిమి శ్రీనివాసులు, ఆవోపా అధ్యక్షులు నూకల రెడ్డెయ్య, సెక్రటరి జొన్న లగడ్డ శ్రీధర్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఉరిమి సుబ్బారావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పబ్బతి సత్యనారాయణ, యల్లనూరు వెంకట రమణతో పాటు పలువురు కమిటీ సభ్యులు ఆదివారం పట్టణంలోని పోరుమామిళ్ళ, మైదుకూరు రోడ్‌లలో ఉండే గాంధీజీ కాంస్య విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ అహింసా మార్గంలో సత్యాగ్రహమే ఆయు ధంగా పోరాడి బ్రిటీష్ పాలకులను తరిమికొట్టి అఖండ భారతదేశానికి స్వేచ్ఛా స్వాతంత్యం ప్రసాదించిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహనీయుల సేవలను స్మరించుకుంటూ ఆయన స్మృతికి ప్రతి ఒక్కరూ ఘన నివాళులర్పించారు.మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ వారి అడుగు జాడల్లో పయనిస్తూ వారిని ఎప్పటికీ స్మరించుకోవాలన్నారు.కార్యక్రమంలో పబ్బతి చక్రపాణి, ఉరిమి సుబ్బారావు, కొలిశెట్టి సుబ్బారావు, మడియాల సుబ్బ య్య, పబ్బతి సురేంద్ర బాబు, మెంటా ప్రసాద్, పబ్బతి సత్యనారాయణ, చిన్ని చెంచురత్నంతో పాటు పలువురు ఆర్యవైశ్య వర్తక సంఘం, ఆవోపా, యువజన సంఘం సభ్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రత్నం ఇఎం పాఠశాలలో మహనీయులకు ఘన నివాళి

బద్వేలు అర్బన్, అక్టోబరు 02 ప్రభాతవార్త :70

స్వాతంత్ర్య సమరయోధుల పోరాటా లే స్వాతంత్ర్య ఫలాలు అని రత్నం ఇం గ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాం డెంట్ తలారి రత్నం అన్నారు. ఆదివారం స్థానిక మహబూబ్ నగర్ వీధిలో ఉండే రత్నం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహు దూర్ శాస్త్రీల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ 1969 అక్టోబరు 2న గుజరాత్‌లోని పోరుబందర్‌లో జన్మించి అహింస అనే ఆయుధంతో బ్రిటీష్ సా మ్రాజ్యాన్ని గడగడలాడించి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయులని కొనియాడారు.కార్యక్రమంలో బద్దెన కళాపీఠం ఉపాధ్యక్షులు సి.వి.నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు జి.సుబ్బయ్య, ఉపాధ్యాయులు ఈశ్వర్ రెడ్డి, కొండారెడ్డి, రాజేశ్వరి తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల కలియక స్ఫూర్తిధాయకం

మైదుకూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త :

వారంతా 39 ఏళ్ళ కిందట పదో తరగతి చదువుకున్నారు. తర్వాత ఉన్నత చదువులకోసం తలోదారి వెళ్ళారు. రెండేళ్ల కిందట వాట్సాప్ గ్రూప్ ప్రారంభించి గెట్ టు గెదర్ జరుపుకోవాలకున్నారు. అయితే కరోనా కారణంగా కుదరలేదు. మైదుకూరు జడ్పి హైస్కూల్‌లో 1983-84 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు కరోనా అనంతరం గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం మైదుకూరులోని ఓ ఫంక్షన్‌హాల్‌లో పూర్వ విద్యార్థుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమ్మేళనం జరుపు సమ్మేళనంలలో తమకు చదువుచెప్పిన ఉపాధ్యాయుల్లో దివంగతులైవారికి, తమతో కలసి చదువుకున్న వారిలో భౌతికంగా దూరమైనవారి పోటోలను సేకరించి వారికి నివాళులు అర్పించి స్ఫూర్తిగా నిలిచారు. పలువురు ఉపాధ్యయులను ఆహ్వానించి వారిని సత్కరించి ఆశీర్వాదలు తీసుకున్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు ఆర్.రామమునిరెడ్డి, శివారెడ్డి, ఉమామహేశ్వరెడ్డి, ఎ. సుబ్బరాయుడు మాట్లాడుతూ స్థాయి భేదాలు లేని వయస్సులో చదువుకొని మిత్రులుగా మారడం గొప్పవిషయమన్నారు. ఎంత ఉన్నత స్థానంలో ఉన్న చదువు చెప్పిన ఉపాధ్యాయులను గౌరవిస్తూ మెలగడం హర్షనీయన్నారు. పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం వందవాసి బాబు, యువవలి గొపి, టి. రామమోహన్, వంకదార సురేష్, బి.ఎన్. శ్రీనివాసులు, కె. వెంకటసుబ్బయ్య, జి. దస్తగిరి, వందవాసి వసంత, వీరభాస్కర్ ఆధ్వర్యంలో జరిగింది.

జాతీయస్థాయి పోటీలలో విద్యాధరి విద్యార్థులు ప్రతిభ

పులివెందుల, అక్టోబరు 02, ప్రభాతవార్త :

జాతీయ స్థాయి పోటీలలో పులివెందుల పట్టణంలోని విద్యాధరి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు ఆరు జాతీయ స్థాయి బహుమతులు గెలుచుకున్నట్లు పాఠశాల సీఈవో దాసరి భానుప్రకాష్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ చెన్నైలో సెప్టెంబరు 27 నుండి 30వ తేదీ వరకు ఐక్యరాజ్య సమితి అనుబంధ స్వచ్ఛంధ సంస్థ అయిన యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన నేషనల్ స్కూల్స్ ఫెస్టివల్‌లో భాగంగా జాతీయస్థాయిలో నిర్వహించిన ఇంగ్లీష్ వక్తృత్వ పోటీలు, డ్రామా పోటీలు, సోలోడా న్స్, గ్రూప్ డ్యాన్స్ పోటీలు, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఏకపాత్రాభినయం పోటీలలో విద్యార్థులు అందరినీ ఆకట్టుకునే విధంగా ప్రదర్శనలు చేశారని సీఈవో భానుప్రకాష్ తెలిపారు. జాతీయస్థాయి పోటీలలో జమ్మూకాశ్మీర్ నుండి తమిళనాడు వరకు 19 రాష్ట్రాలలోని 8 నుంచి 12 తరగతులలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు వచ్చారన్నారు. వీరితో పోటీపడి బహుమతులు పొందిన మా విద్యార్థులు అరిణ్‌హుసేన్, ఝాన్సీ లక్ష్మిభాయి శ్రీలేఖ, సోహెల్‌ఖాన్ జాతీయస్థాయిలో తమ ప్రతిభను చాటడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ నాగరాజు, ప్రిన్సిపల్ జాకీర్‌హుసేన్‌లు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు చిన్నారులను అభినందించారు.

మహాత్మా గాంధీజీ ఆశయాలను పాటిద్దాం

దువ్వూరు, అక్టోబరు 2, ప్రభాతవార్త:

మహాత్మాగాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ దేశానికి స్వాతంత్ర్యం తేవడానికి అనేక పోరాటాలు చేశారన్నారు. ఆయన చేసిన సేవలు దేశం ఎన్నడూ మరవలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయచంద్రారెడ్డి, ఏవో నాగేంద్ర బాబు, మాజీ సర్పంచి లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బిందె సేవ

దువ్వూరు, అక్టోబరు 2, ప్రభాతవార్త:

స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయం నుంచి దువ్వూరు ఆర్యవైశ్యులు ఆదివారం వైభవంగా బిందె సేవ నిరవహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి బిందె సేవ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కాయ కర్పూరాన్ని ఆర్యవైశ్య సభ్యులు సమర్పించారు. ఈ సంద ర్భంగా సుప్రభాత సేవ, చండీ హోమం, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అమ్మవారు సరస్వతిదేవి అలంకారంలో దర్శనమిచ్చారు.

సొంత నిధులతో నీటి మళ్లింపు

– టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి

కమలాపురం, అక్టోబరు 2, ప్రభాతవార్త:

కమలాపురం, చదిపిరాళ్ల చెరువులకు పూర్తి స్థాయిలో నీరు రావడంతో అక్కడి చెరువు కట్టలపై పూజలు నిర్వహించి జలహారతిని టీడ